November 13, 2026

BSE Limited,
14th Floor, P.J. Towers,
Dalal Street,
MUMBAI - 400 001
(**Scrip Code No. 502330**)

National Stock Exchange of India Ltd.
"Exchange Plaza",
Bandra-Kurla Complex,
Bandra (E), MUMBAI - 400 051
(**Symbol – ANDHRAPAP; Series – EQ**)

Sub: **Newspaper Advertisement(s) regarding Notice of Special Window for Transfer and Dematerialisation of Physical Securities**

Dear Sir / Madam,

Please find enclosed herewith copies of Newspaper Advertisement published on November 13, 2026 in "Business Standard" (All English editions) and "Andhra Prabha" (Rajahmundry Edition) regarding Notice intimating the shareholders about the opening of Special Window for Transfer and Dematerialization of Physical Securities, in accordance with Circular No. SEBI Circular No. HO/38/13/11(2)2026-MIRSD-POD/ I/3750/2026 dated January 30, 2026 issued by the Securities and Exchange Board of India.

The aforesaid News Paper Advertisement has also been uploaded on the website of the Company at www.andhrapaper.com.

This is for your information and records.

Thanking you,

Yours faithfully,

For Andhra Paper Limited

Bijay Kumar Sanku

Digitally signed by Bijay Kumar Sanku
Date: 2026.11.13 15:15:23 +05'30'

Bijay Kumar Sanku
Company Secretary

Encl: As above

CUPID LIMITED

Manufacturer & Exporter of Male Condoms, Female Condoms, Water Based Lubricant and In Vitro Diagnostics (IVD)

A-68, M.I.D.C. (Malegaon), Sinnar, Nashik-422 113, Maharashtra, India,
Tel No.: +91 2551 230280 / 230772, Fax: +91 2551 230279 CIN No.: - L25193MH1993PLC070846
E-mail: cs@cupidlimited.com Website: www.cupidlimited.com

STATEMENT OF UN-AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED SEPTEMBER 30, 2026

The Board of Directors of the Company, at the meeting held on November 11, 2026 approved the un-audited financial results of the Company, for the quarter and half year ended September 30, 2026. The results, along with the Auditor's Limited Review Report, have been posted on the Company's website at https://www.cupidlimited.com/financial-reports/ and can be accessed by scanning the QR code.

Place: Mumbai
Date: November 11, 2026

For Cupid Limited
SD/-
Aditya Kumar Halwasiya
Chairman and Managing Director

Note: The above intimation is in accordance with Regulation 33 read with Regulation 47(1) of the SEBI (Listing Obligation & Disclosure Requirements) Regulations, 2015.

ZUARI INDUSTRIES LIMITED

CIN - L65921GA1967PLC000157

PODDAR SAROJ PODDAR GROUP

Regd. Office: Jai Kisaan Club, Jalvayu Colony Road, Near MES College, Zuarinagar, Sancoale, Goa – 403726
Telephone: (0832) 2592181, 2592182; **Email:** ig.zgl@adventz.com; **Website:** www.zuariindustries.in

UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30 SEPTEMBER 2026

In Compliance of Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, as amended, ("SEBI Listing Regulations"), the Board of Directors of Zuari Industries Limited ("Company") at its meeting held on Thursday, 12 November 2026 approved the Unaudited Financial Results (Standalone and Consolidated) of the Company for the quarter and half year ended 30 September 2026 ("Financial Results").

The Financial Results, along with the Auditors' Reports thereon issued by M/s. V Sankar Aiyar & Co., Chartered Accountants, Statutory Auditors of the Company are available on the websites of Stock Exchanges, i.e. BSE Limited and National Stock Exchanges of India Limited at www.bseindia.com and www.nseindia.com respectively and also posted on the website of the Company at www.zuariindustries.in. In compliance with Regulation 47 of the SEBI Listing Regulations, we hereby notify that the same can also be accessed by scanning the below Quick Response (QR) code.

Place: Gurugram
Date: 12 November 2026

For and on behalf of the Board of Directors of
Zuari Industries Limited
Sd/-
Athar Shahab
Managing Director
DIN: 01824891

A. K. CAPITAL SERVICES LIMITED

BUILDING BONDS

Registered Office: 603, 6th Floor, Windsor, Off CST Road, Kalina, Santacruz (East), Mumbai - 400 098
Tel: 91(022) 6754 6500 | **Fax:** 91(022) 6610 0594 | **Email:** compliance@akgroup.co.in
Website: www.akgroup.co.in | **CIN:** L74899MH1993PLC274881

NOTICE OF RECORD DATE

Pursuant to Regulation 42 and other applicable regulations, if any, of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 the Board of Directors at their meeting held on Thursday, November 12, 2026, has declared the second Interim Dividend for the financial year 2026-27 of INR 18/- per fully paid up equity share at 180% (face value of INR 10/- per equity share) and fixed the Record Date as Wednesday, November 18, 2026 to determine the names of the equity shareholders of the Company who shall be entitled to receive the second Interim Dividend.

The said notice is also available on the BSE website (www.bseindia.com) and on the Company's website (www.akgroup.co.in)

For A. K. Capital Services Limited
Sd/-
A. K. Mittal
Managing Director
(DIN: 00698377)

Date: November 12, 2026
Place: Mumbai

ANDHRA PAPER LIMITED

Serving you with pride..

(Corporate Identity Number: L21010AP1964PLC001008)
An ISO 9001:2015, ISO 14001:2015, ISO 45001:2018 Certified Company

Regd. Office: Rajahmundry-533 105, East Godavari District, India. Tel: +91-883-2471831
Corp. Office: 31, Chowringhee Road, Park Street, Kolkata-700 016, India. Tel: +91-33-71500500
Website: **www.andhrapaper.com** E-mail: **bijaykumar.sanku@andhrapaper.com**

NOTICE TO SHAREHOLDERS

Special Window for Transfer and Dematerialisation of Physical Securities

Pursuant to SEBI Circular No. HO/38/13/11(2)2026-MIRSD-POD/ I/3750/2026 dated January 30, 2026, shareholders are informed that a another special trading window has been opened for a period of **February 05, 2026 to February 04, 2027** (both days inclusive), this window intended to facilitate the transfer and dematerialisation of physical securities that were earlier rejected, returned or remained unprocessed due to deficiencies in documentation, procedural issues, or other reasons prior to April 01, 2019. Refer to the following matrix with regard to the applicability of lodgement.

Execution Date of Transfer Deed	Lodged for transfer before April 01, 2019?	Original Security Certificate Available?	Eligible to lodge in the current window?
Before April 01, 2019	No (it is fresh lodgement)	Yes	✓
Before April 01, 2019	Yes (it was rejected/ returned earlier)	Yes	✓
Before April 01, 2019	Yes	No	×
Before April 01, 2019	No	No	×

Kindly note that the request(s) which are accompanied by original share certificate(s) along with transfer deeds and relevant supporting documents will only be considered under this special trading window. The securities so transferred shall be mandatorily credited to the transferee only in demat mode and shall be under lock-in for a period of one year from the date of registration of transfer. During this lock-in period, the securities cannot be transferred, lien-marked or pledged.

Submit original transfer documents along with corrected or missing details to our Registrar and Share Transfer Agent (RTA) at M/s KFin Technologies Limited, Unit: Andhra Paper Limited, Selenium Building, Tower-B, Plot No 31 & 32, Financial District, Nanakramguda, Serilingampalli, Rangareddi, Hyderabad, Telangana – 500 032 (Tel No: 1-800-309-4001).

For Andhra Paper Limited
Sd/-
Bijay Kumar Sanku
Company Secretary

Place: Rajahmundry
Date: November 12, 2026

Dish TV India Ltd

Corporate office: 11th Floor, Tower 3, Embassy Oxygen Busines Park, Plot No. 7, Sec-144, Noida- 201304, Uttar Pradesh
Regd. Office: 1st Floor, Gala No. 121, Hindustan Kohinoor Industrial Complex, Lal Bahadur Shastri (LBS) Marg, Vikhroli (West), Mumbai – 400083, Mumbai Suburban, Maharashtra
CIN: L51909MH1988PLC287553, Tel.: 0120-5047005/5047000, Fax: 0120-4357078
E-mail: investor@dishd2h.com, Website: www.dishd2h.com

Extract of statement of standalone and consolidated financial results for the quarter and half year ended 30 September 2026

(Rs. In Lacs)

Particulars	Standalone						Consolidated					
	Quarter ended			Year ended			Quarter ended			Year ended		
	30.09.2026	30.06.2026	30.09.2025	30.09.2026	30.09.2025	31.03.2026	30.09.2026	30.06.2026	30.09.2025	30.09.2026	30.09.2025	31.03.2026
1. Total income from operations	11,003	7,370	11,896	18,373	27,612	46,557	29,209	26,583	29,113	55,792	62,049	116,261
2. Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	(3,336)	(7,552)	(6,014)	(10,888)	(8,340)	(20,937)	(29,574)	(28,630)	(13,265)	(58,204)	(22,446)	(66,116)
3. Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	(3,336)	(7,552)	(6,014)	(10,888)	(8,340)	(80,146)	(29,574)	(28,630)	(13,265)	(58,204)	(22,446)	(80,464)
4. Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	(3,336)	(7,552)	(6,014)	(10,888)	(8,340)	(80,146)	(29,574)	(28,630)	(13,265)	(58,204)	(22,718)	(80,736)
5. Total comprehensive income for the period [comprising profit/ (loss) for the period (after tax) and other comprehensive income (after tax)]	(3,350)	(7,536)	(6,046)	(10,886)	(8,356)	(79,818)	(29,770)	(28,603)	(13,236)	(58,373)	(22,662)	(80,106)
6. Equity Share Capital	18,413	18,413	18,413	18,413	18,413	18,413	18,413	18,413	18,413	18,413	18,413	18,413
7. Other Equity	-	-	-	(400,873)	(318,660)	(390,040)	-	-	-	(480,991)	(365,311)	(422,672)
8. Basic and diluted earnings per share (for continuing and discontinued operations) of Re. 1 each (not annualised) (In Rs.)	(0.17)	(0.39)	(0.31)	(0.57)	(0.43)	(4.17)	(1.54)	(1.49)	(0.69)	(3.03)	(1.18)	(4.20)

Notes:

1.This financial result has been prepared in accordance with Indian Accounting Standards (Ind AS), the provisions of Companies Act, 2013 (the Act), as applicable and guidelines issued by Securities and Exchange Board of India (SEBI).

2.The above information is an extract of the detailed format of financial results filed by the company with the stock exchanges under regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the above financial results are available on the Stock Exchange websites, (www.bseindia.com and www.nseindia.com) and also on Company's website at www.dishd2h.com. Scan the below QR Code to view the financial results.

Place: Noida
Date: 12 November 2026

For and on behalf of the Board of Directors
DISH TV INDIA LIMITED

Mr. Manoj Dobhal
CEO and Whole time Director
DIN: 10536036

FORM G
(Version 2)

INVITATION FOR "EXPRESSION OF INTEREST FOR CMP EURO TECHNOPLAST PRIVATE LIMITED OPERATING IN "PLASTIC COMPONENTS/PROMOTIONAL ITEMS FOR THE CONFECTIONERY AND TOY INDUSTRIES" AT PUNE

(Under Regulation 36A(1) of the Insolvency and Bankruptcy Board of India (Insolvency Resolution Process for Corporate Persons) Regulations, 2016)

SL	RELEVANT PARTICULARS	
1.	Name of the Corporate Debtor along with PAN & CIN/ LLP No.	**CD - CMP Euro Technoplast Private Limited** **PAN No. -** AAFCC5010Q **CIN No. -** U25203MH2013PTC250785
2.	Address of the Registered Office	**Registered Office:** Shop No. 10, Plot No. 62, Aggarwal Trade Centre, Sector 11, CBD Belapur, Thane, Maharashtra - 400614, India.
3.	URL of Website	**https://cmpeurotechnoplast.sumedhamanagement.com/**
4.	Details of place where majority of fixed assets are located	**CMP Euro Technoplast Pvt Ltd Indapur** Address:Plot No. A 99 Midc area, Loni Devkar Midc Indapur, Tal Indapur, Dist- Pune, Pincode 413132.
5.	Installed capacity of main products / services	Plant Site is equipped with following: • 28 Machines for moulding plastic materials from 100 to 150 Tons on three shift basis • 12 Pad-printing machines with rotating belt from 4 to 6 colours • 16 welding machines with rotary table • Working capacity for 24/7 with 3 diesel generators kala genset (2*200 KVA + 1*250 KVA)
6.	Quantity and value of main products / services sold in last financial year	Sale of Goods for INR 3,83,76,325/- as on 31st March 2025 In FY 2021-22, it produced 8,55,00,000 complete surprises (toys) for a total of 38,70,00,000 plastic components. Highest in FY 2018-19 for 148.4 Million Units
7.	Number of employees/ workmen	N.A.
8.	Further details including last available financial statements (with schedules) of two years, lists of creditors are available at URL:	Further details about the Corporate Debtor or any additional information can be obtained from the Resolution Professional through the provided Email address: **ip.cmpeurotechnoplastpvtltd@gmail.com**
9.	Eligibility for resolution applicants under section 25(2)(h) of the Code is available at URL:	The information can be obtained from the Resolution Professional through email: **ip.cmpeurotechnoplastpvtltd@gmail.com**
10.	Last date for receipt of expression of interest	28-11-2026
11.	Date of issue of provisional list of prospective resolution applicants*	08-12-2026
12.	Last date for submission of objections to provisional list	13-12-2026
13.	Date of issue of final list of prospective resolution applicants	23-12-2026
14.	Date of issue of information memorandum, evaluation matrix and request for resolution plans to prospective resolution applicants	28-12-2026 (subject to receipt of Non-Disclosure Agreement by Eligible PRAs)
15.	Last date for submission of resolution plans	27-01-2027
16.	Process email id to submit Expression of Interest	**ip.cmpeurotechnoplastpvtltd@gmail.com**
17.	Details of the Corporate Debtor's registration status as MSME	The Corporate Debtor is registered with Ministry of Micro, Small and Medium Enterprise. **UAM No.:** MH18B0000808

***It is to be noted that as per FORM G (Version 1) dated 09.10.2026, the Provisional List of Prospective Resolution Applicants have been issued on 03.11.2026, those PRAs shall continue to be part of FORM G (Version 2) based upon their respective eligibility.**

Further, refer Expression of Interest (EOI) Process Document available on the website of the corporate debtor at **https://cmpeurotechnoplast.sumedhamanagement.com/** or send an email to **ip.cmpeurotechnoplastpvtltd@gmail.com** for relevant dates and detailed Expression of Interest.

Mr. Bijay Murmuria
Authorised Insolvency Professional
Sumedha Management Solutions Private Limited (IPE)
IBBI Regn. No.: IBBI/IPE-0020/IPA-1/2022-23/50023
AFA – AA1/50023/02/311226/20067 Valid upto 31.12.2026
Registered address with IBBI: 2B, Geetanjali Apartment, 8B, Middleton Street, Kolkata- 700071
Registered e-mail ID with IBBI: info@sumedhamanagement.com
Resolution Professional
In the matter of CMP Euro Technoplast Private Limited
Website: https://cmpeurotechnoplast.sumedhamanagement.com/
Process email ID: ip.cmpeurotechnoplastpvtltd@gmail.com

Place: Kolkata Date: 13.11.2026

TECHNO ELECTRIC & ENGINEERING COMPANY LIMITED

CIN: L40108HR2005PLC142826
Corporate Office: "Park Plaza" 71, Park Street, Kolkata - 700 016
Email: desk.investors@techno.co.in Website: www.techno.co.in
Phone No.: 033 4051 3000, Fax No.: 033 4051 3326

Extract of Statement of Standalone and Consiolidated Unaudited Financial Results for the quarter and six month period ended 30 September, 2026

(₹ in Millions)

PARTICULARS	Standalone						Consolidated					
	Quarter ended			Six Month ended		Year ended	Quarter ended			Six Month ended		Year ended
	30th Sep 2026	30th Jun 2026	30th Sep 2025	30th Sep 2026	30th Sep 2025	31st Mar 2026	30th Sep 2026	30th Jun 2026	30th Sep 2025	30th Sep 2026	30th Sep 2025	31st Mar 2026
	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
Total income from operations (net)	10,968.17	6,416.41	8,386.15	17,384.58	13,523.29	32,524.77	11,078.68	6,303.41	8,434.25	17,382.09	13,693.99	32,516.33
Net Profit / (Loss) for the period / year from continuing operations (before Tax, Exceptional and/or Extraordinary items)	1,770.30	1,214.47	1,441.96	2,984.77	2,669.55	5,906.80	1,978.44	1,184.70	1,395.72	3,163.14	2,757.02	5,751.48
Net Profit / (Loss) for the period/ year from Discontinued operations (before Tax, Exceptional and/or Extraordinary items)	-	-	-	-	336.31	336.31	-	-	-	-	336.31	336.31
Net Profit / (Loss) for the period / year from continuing operations before tax (after Exceptional and/or Extraordinary items)	1,770.30	1,214.47	1,441.96	2,984.77	2,669.55	5,906.80	1,978.44	1,184.70	1,395.72	3,163.14	2,757.02	5,751.48
Net Profit / (Loss) for the period / year from discontinued operations before tax (after Exceptional and/or Extraordinary items)	-	-	-	-	336.31	336.31	-	-	-	-	336.31	336.31
Net Profit / (Loss) for the period / year from continuing operations after Tax(after Exceptional and /or Extraordinary items)	1,360.58	961.55	1,233.98	2,322.13	2,215.53	5,167.70	1,584.09	933.28	1,039.83	2,517.37	2,149.36	4,486.98
Net Profit / (Loss) for the period / year from discontinued operations after Tax(after Exceptional and /or Extraordinary items)	-	-	-	-	251.67	251.67	-	-	-	-	251.67	251.67
Total Comprehensive Income for the year	1,360.46	961.44	1,233.48	2,321.90	2,466.23	5,418.95	1,658.27	930.12	1,208.30	2,588.39	2,578.15	5,219.42
Equity Share Capital	232.60	232.60	232.60	232.60	232.60	232.60	232.60	232.60	232.60	232.60	232.60	232.60
Other Equity (excluding Revaluation Reserves)	-	-	-	-	-	41,809.25	-	-	-	-	-	41,335.95
Earnings Per Share (After tax and before Exceptional items) (of ` 2/- each) for continuing operations												
Basic :	11.70	8.27	10.61	19.97	19.05	44.44	13.62	8.02	8.94	21.65	18.48	38.58
Diluted:	11.70	8.27	10.61	19.97	19.05	44.44	13.62	8.02	8.94	21.65	18.48	38.58
Earnings Per Share (After tax and before Exceptional items) (of ` 2/- each) for discontinued operations												
Basic :	-	-	-	-	2.16	2.16	-	-	-	-	2.16	2.16
Diluted:	-	-	-	-	2.16	2.16	-	-	-	-	2.16	2.16
Earnings Per Share (After tax and before Exceptional items) (of ` 2/- each) for continuing and discontinued operations												
Basic :	11.70	8.27	10.61	19.97	21.21	46.60	13.62	8.02	8.94	21.65	20.64	40.74
Diluted:	11.70	8.27	10.61	19.97	21.21	46.60	13.62	8.02	8.94	21.65	20.64	40.74

Note : The above is an extract of the detailed format of Financial Results for the quarter and six month ended period September, 2026 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Financial Results are available on the Stock Exchange websites, www.nseindia.com and www.bseindia.com and on the Company's website www.techno.co.in.

Place : Kolkata
Date : 12-11-2026

For and on behalf of the Board of Directors
(P. P. Gupta)
Managing Director
(DIN:00055954)

ఊరిస్తున్న పీఠం!

సీమ జిల్లాల్లో పదవుల ఉత్కంఠ
జెడ్పీ చైర్‌పర్సన్, ఎంపీపీ కోసం ఆరాటం
95శాతం మండలాల్లో కూటమిదే హవా
కొత్త జిల్లాల పీఠాలకు డిమాండ్ ఎక్కువ

తిరుపతి (రాయలసీమ), ఆంధ్రప్రభ బ్యూరో : మండల, జిల్లా పరిషత్ పాలకమండళ్ళ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాయలసీమలో ఏ పదవి ఎవరిని వరిస్తుందనే అంశంపై కూటమి పార్టీలలో ఉత్కంఠ మొదలైంది. మొత్తం 243 మండలాలకు చెందిన 199 జెడ్పీటీసీలు, 2,459 ఎంపీటీసీలను కైవశం చేసుకున్న కూటమి 8 జిల్లా పరిషత్ అధ్యక్ష పీఠాలను, 230 మండల పరిషత్ అధ్యక్ష పీఠాలను సునాయాసంగా దక్కించుకునే అర్హతను సాధించింది. అందుకు తగినట్టే ఆ పీఠాలపై కూర్చోడానికి పోటీలు పడుతున్న ఔత్సాహికులు పార్టీల అధినేతల కరుణా కటాక్షాల కోసం క్యూలు కడుతున్నారు. ముఖ్యంగా కొత్తగా ఏర్పడిన నాలుగు జిల్లాల తొలి జిల్లా పరిషత్ అధ్యక్షులని పించుకోడానికి పోటీ ఎక్కువగా కనిపిస్తోంది.



రాయలసీమ పరిధిలోని 8 జిల్లాలకు చెందిన 243 మండలాలకు చెందిన 243 జెడ్పీటీసీ, 3,198 ఎంపీటీసీలకు గత వారం ఎన్నికలు జరిగాయి. నామినేషన్ పర్వంలోనే జరిగిన ఏకగ్రీవ ఎన్నికలలో కూటమి 43 (తెలుగుదేశం 39, బీజేపీ 3, జనసేన 1) జెడ్పీటీసీలను, 990 (తెలుగుదేశం 910, బీజేపీ 40, జనసేన 40) ఎంపీటీసీలను దక్కించుకోగా.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 1 జెడ్పీటీసీని, 81 ఎంపీటీసీలను గెలుచుకోగలిగింది. ఆపై ఎన్నికలు జరిగిన 199 జెడ్పీటీసీల్లో కూటమి 156 (తెలుగుదేశం 144, బీజేపీ 7, జనసేన 5) స్థానాలను, 2,116 ఎంపీటీసీ స్థానాల్లో కూటమి పార్టీలు 1,469 (తెలుగుదేశం 1,389, బీజేపీ 32 జనసేన 48) స్థానాలను గెలుచుకోగా వైసీపీ 38 జెడ్పీటీలకు, 603 ఎంపీటీసీలకు పరిమితం అయింది. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు ఈనెల 19వ తేదీన 8 జిల్లాలకు చెందిన 243 మండల పరిషత్ అధ్యక్షపదవులకు, 20వ తేదీన 8 జిల్లా పరిషత్ అధ్యక్ష పదవులకు, ఎన్నికలు జరగనున్నాయి. అందులో నాలుగేళ్ల క్రితమే కొత్తగా ఏర్పడిన తిరుపతి, అన్నమయ్య, నంద్యాల, శ్రీ సత్యసాయి జిల్లాల జిల్లా పరిషత్ అధికార పీఠాలకు తొలిసారి ఎన్నికలు జరగనున్నాయి.

సాధించిన స్థానాల సంఖ్యా పరంగా ముందంజలో ఉన్న కూటమి పార్టీల స్థానిక నాయకులలో మండల పరిషత్, జిల్లా పరిషత్ అధ్యక్ష పదవుల పట్ల సందడి మొదలైంది. ముఖ్యంగా జిల్లా పరిషత్ అధ్యక్ష పదవుల విషయానికి వస్తే, తిరుపతి, చిత్తూరు,అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆశావహులు ఎక్కువ శాతం తెలుగుదేశం వారే కాగా శ్రీ సత్య సాయి, కడప జిల్లాల్లో వారితో పాటు కూటమి లోని జనసేన, బీజేపీ నాయకుల్లో కూడా ఆశావహులు కనిపిస్తున్నారు.

జెడ్పీ పీఠంపై ఆశలు..

జిల్లాల వారీగా పరిశీలించినప్పుడు అనంతపురం, కర్నూలు, నంద్యాల, చిత్తూరు జిల్లాల్లో తెలుగుదేశం పార్టీకే చెందిన ముగ్గురు, నలుగురు ఆశిస్తుండగా కడప, తిరుపతి జిల్లాలో ఇద్దరేసి చొప్పున పోటీ పడుతున్నారు. సత్యసాయి జిల్లాలో తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన ఇద్దరు నాయకులు పోటీలో ముందంజ లో ఉన్నారు అన్నమయ్య జిల్లాలో తెలుగుదేశం పార్టీ కి చెందిన సుగవాసి ప్రసాద్ బాబు పేరు దాదాపు ఖరారైనట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు ఎవరి స్థాయి మేరకు వారు తమ పార్టీల అధినాయకుల ద్వారా ప్రయత్నాలను ముమ్మరం చేశారు. స్థానికంగా గెలిచిన జడ్పిటిసిల మద్దతును కూడగట్టే పనిలో కూడా నిమగ్న మవుతున్నారు.

అధ్యక్ష పదవి వీలుకాని పక్షంలో జనసేన, బీజేపీ లకు జిల్లా పరిషత్ పాలక మండళ్లకు చెందిన ఉపాధ్యక్షపదవులు, కో ఆప్షన్ పదవులు ఇచ్చే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. ఇక మండల పరిషత్ అధ్యక్షపదవుల విషయంలో కూడా కూటమి పార్టీలు గెలిచిన 230 మండలాల్లో సగానికి పైగా మండలాల్లో తెలుగుదేశం పార్టీ లో అంతర్గతంగా, 30 శాతం మండలాల్లో జనసేన, బీజేపీ పార్టీల నుంచి ఆశావహులు కనిపిస్తున్నారు. స్థానికంగా ఎవరి ప్రయత్నాలు వారు చేస్తూనే జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి నాయకుల ద్వారా శక్తి కొలది ప్రయత్నాలు చేయడంలో కూటమి పార్టీల ఆశావహులు ముమ్మరంగా ఉన్నారు.

వీజీయఫ్ సహాయం ప్రజా ద్రోహమా?

●మాజీ సీఎం జగన్ ఆరోపణలపై మంత్రి సత్యకుమార్ లేఖ

అమరావతి, ఆంధ్రప్రభ: పీపీపీ విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్రం నుంచి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) పొందడంపై మాజీ సీఎం జగన్ చేసిన విమర్శలను వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఖండించారు. ఈ మేరకు నాలుగు పేజీల బహిరంగ లేఖ విడుదల చేశారు. నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, బాపట్ల, పెనుగొండ వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.3,706.60 కోట్ల వ్యయంలో కేంద్రం రూ.1,091.11 కోట్లు (30శాతం) వీజీఎఫ్‌గా ఇవ్వడానికి సూత్రప్రాయంగా అంగీకరిం చిందన్నారు. రాష్ట్రానికి కేంద్ర సహాయం తీసుకురావడం ప్రజా ద్రోహం ఎలా అవుతుందని ప్రశ్నించారు. 17 వైద్య కళాశాలల నిర్మాణానికి జగన్ ప్రభుత్వం రూ.8,480 కోట్ల ప్రాజెక్టును ప్రకటించినప్పటికీ, నాలుగేళ్లలో కేవలం రూ.1,406.60 కోట్లు (16.56శాతం) మాత్రమే ఖర్చు చేసిందని మంత్రి పేర్కొన్నారు. చాలా కళాశాలల్లో పనులు మందగించాయని, పులివెందుల కళాశాలకు మాత్రమే అధిక నిధులు కేటాయించారని విమర్శించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను కూటమి ప్రభుత్వంపై మోపడం సరికాదని మంత్రి స్పష్టం చేశారు.

ఓటరు దరఖాస్తుల పరిష్కారంలో వేగం

●పెండింగ్‌లో 1.40 లక్షలు ●అదనపు సీఈఓ ఢిల్లీరావు

అమరావతి, ఆంధ్రప్రభ : ఓటరు జాబితా సవరణలో భాగంగా అందిన దరఖాస్తుల పరిష్కారంపై ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. అదనపు సీఈఓ ఢిల్లీరావు తెలిపిన వివరాల ప్రకారం, నవంబర్ 12 నాటికి ఏడు రోజులకుపైగా 1,40,234 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఫారం-6 (కొత్త ఓటరు నమోదు) కింద వచ్చిన 12.87 లక్షల దరఖాస్తుల్లో 10.39 లక్షలు పరిష్కరించగా, 94,733 పెండింగ్‌లో ఉన్నాయి. విశాఖపట్నం (8,331)లో అత్యధిక పెండింగ్ నమోదైంది. ఫారం-7 (పేరు తొలగింపు) కింద 51.42 లక్షల దరఖాస్తుల్లో దాదాపు అన్నీ పరిష్కరించగా, కేవలం 797 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. ఫారం-8 (చిరునామా, ఇతర వివరాల సవర) కింద 14.40 లక్షల దరఖాస్తుల్లో 44,704 ఇంకా పరిష్కారం కావాల్సి ఉంది. ఇందులో విశాఖపట్నం (6,285), వైఎస్సార్ (4,301) జిల్లాల్లో అత్యధిక పెండింగ్ నమోదైంది. మొత్తంగా ఫారం-6లో 94,733, ఫారం-8లో 44,704, ఫారం-7లో 797 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వీటి పరిష్కారాన్ని వేగవంతం చేయాలని ఎన్నికల యంత్రాంగం అధికారులను ఆదేశించింది.

నిందితుల పరేడ్‌పై పిల్ ముగింపు

వివరాలు నమోదు చేసి
పిల్ మూసివేసున్నట్లు ప్రకటించిన హైకోర్టు


అమరావతి, ఆంధ్రప్రభ: నిందితులను వీధుల్లో నడిపిస్తూ పరేడ్ నిర్వహించడం, మీడియా ముందు హాజరుపరచడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని హైకోర్టు మూసివేసింది. కోర్టు ఆదేశాల మేరకు నిందితులతో పరేడ్‌లు నిర్వహించవద్దని డీజీపీ సెప్టెంబర్ 18న అన్ని జిల్లాల ఎస్పీలకు సర్క్యులర్ జారీ చేసినట్లు ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఆదేశాలను ఉల్లంఘించిన పోలీసు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు కూడా వెల్లడించింది. పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని ప్రస్తావించినప్పటికీ, డీజీపీ సర్క్యులర్‌పై సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో ప్రభుత్వ వివరణను నమోదు చేసిన ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ లిసాగిల్, జస్టిస్ చల్లా గుణ రంజన్ ధర్మాసనం పిల్‌పై విచారణను ముగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, డీజీపీ ఇచ్చిన సర్క్యులర్‌పై పిటిషనర్ తరపు న్యాయవాది కూడా సంతృప్తి వ్యక్తం చేయడంతో ప్రభుత్వ న్యాయవాది చెప్పిన వివరాలు నమోదు చేసిన ధర్మా సనం పిల్‌పై విచారణను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ లిసాగిల్, జస్టిస్ చల్లా గుణరంజన్ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

రూ.200 కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్తారా?

ఇరుపక్షాల తీరుపై హైకోర్టు అసహనం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: కేవలం రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు వివాదంపై సుప్రీంకోర్టు వరకు వెళ్లి న్యాయపోరాటం చేయడంపై హైకోర్టు ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. చిన్న చిన్న విషయాలను ప్రతిష్ఠగా తీసుకుని న్యాయ పోరాటాలకు దిగడం వల్ల కక్షిదారులకు ఆర్థిక నష్టంతోపాటు న్యాయస్థానాలపై పని భారం పెరుగుతుందని వ్యాఖ్యానించింది. ఇలాంటి వివాదాల్లో పట్టుదలకు పోకుండా వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని ఇరు పక్షాలకు హితవు పలికింది. అపోలో ఆసుపత్రిలో ఔట్ పేషెంట్‌గా వైద్యం చేయించుకునేందుకు వెళ్లిన తన నుంచి రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేయడం అక్రమమంటూ విశాఖపట్నానికి చెందిన శంకర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఈ చిన్న మొత్తంపై రాష్ట్ర వినియోగదారుల కమిషన్, జాతీయ వినియోగదారుల కమిషన్, చివరకు సుప్రీంకోర్టు వరకు వెళ్లి తిరిగి హైకోర్టును ఆశ్రయించడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. రూ.500 వైద్యుడి కన్సల్టేషన్ ఫీజు చెల్లించడంపై అభ్యంతరం లేనప్పుడు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజుపై మాత్రమే ఎందుకు వివాదం చేస్తున్నారని ప్రశ్నించింది. ఆసుపత్రుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు నిర్దిష్ట విధానం ఉంటుందని, రోగుల వైద్య చరిత్ర, గతంలో చేయించుకున్న పరీక్షలు, ఆరోగ్య పరిస్థితుల వివరాలను భద్రపరిచేందుకు ఇది ఉపయోగపడుతుందని ధర్మాసనం పేర్కొంది. భవిష్యత్తులో రోగులు తిరిగి వచ్చినప్పుడు ఈ వివరాలు వైద్యులకు ఉపయోగపడతాయని తెలిపింది. రూ.200 తిరిగి చెల్లిస్తే వివాదం పరిష్కారమయ్యేది కదా అని ఆసుపత్రిని ప్రశ్నించింది. ప్రతి చిన్న విషయానికీ తామే గెలవాలనే ధోరణి సరికాదని, ఇలాంటి పట్టుదల ఆర్థిక భారంతోపాటు మానసిక ఒత్తిడికి కూడా కారణమవుతుందని వ్యాఖ్యానించింది. ఇటువంటి కేసులతో కోర్టుల విలువైన సమయం వృథా అవుతోందని, పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుతోందని పేర్కొంది. పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు పిటిషనర్ అంగీకరించడంతో ధర్మాసనం అందుకు సమ్మతించింది.

డాక్టర్ జీవీ పూర్ణచంద్‌కు జ్ఞానజ్యోతి పురస్కారం



అమరావతి, ఆంధ్రప్రభ : ప్రముఖ కవి, శతాధిక గ్రంథకర్త, భాషా పరిశోధ కులు డాక్టర్ జీవీ పూర్ణచంద్‌కు జ్ఞానజ్యోతి పురస్కారం అందజేస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాశ్ తెలిపారు. తమ సంఘం తరపున ప్రతిఏటా సాహితీ ప్రముఖులకు జ్ఞానజ్యోతి పురస్కా రాలను ప్రదానం చేస్తున్నామని ఈ ఏడాది జీవీ పూర్ణచంద్‌కు ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 18న విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో జరిగే కార్యక్రమంలో ఆయనకు పురస్కారాన్ని ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. బహుముఖ గ్రంథ రచయితగా, తెలుగు భాషా వికాసానికి పూర్ణచంద్ చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేయడం సంతోషంగా ఉందన్నారు.

శేఖర్ మాస్టర్‌కు తప్పిన ప్రమాదం

● కారును ఢీకొన్న లారీ... అంతా సురక్షితం



శంషాబాద్(హైదరాబాద్), ఆంధ్రప్రభ : ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్‌కు ప్రమాదం త్రుటిలో తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న కారు రోడ్డు ప్రమాదానికి గురైన సంఘటన పెద్ద షాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండల పరిధిలోని ముచ్చింతల్ గ్రామంలో చిరంజీవి సినిమా షూటింగ్ ముగించుకుని హైదరాబాద్ కు కోట మధుసూదన్, అతని కుమారుడు శ్రీకర్ బాబు, శేఖర్ మాస్టర్ కలిసి గొల్లూరు గ్రామం నుండి తిరిగి వస్తుండగా ఉదయం 5.20 గంటల సమయంలో పాలమాకుల పి1 రోడ్డులో సంఘిగూడ వైపు యూటర్న్ వద్ద శేఖర్ మాస్టర్ ఇనోవా కారును పాలమాకుల వైపు నుంచి మహేంద్ర బోలేరో ట్రాక్ అతివేగంతో వెనుక వైపు నుండి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు తీవ్రంగా నుజ్జునుజ్జయింది. కారులో ప్రయాణిస్తున్న నలుగురుకి ఎలాంటి ప్రమాదం జరగలేదు. సురక్షితంగా బయటపడ్డారు. ఈ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మురసు నష్టాల పరిశీలన

●నేటి నుంచి కేంద్ర బృందం పర్యటన
●బాపట్ల, పల్నాడు, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ●ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ కానున్న అధికారులు

అమరావతి, ఆంధ్రప్రభ: మురసు తుపాను ప్రభావిత జిల్లాల్లో జరిగిన నష్టాలను అంచనా వేసేందుకు ఏడుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం నేడు, రేపు రాష్ట్రంలో పర్యటించనుంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం (ఐఎంసీటీ) రెండు బృందాలుగా విడిపోయి నాలుగు జిల్లాల్లో పర్యటించ నుంది. ఈ విషయాన్ని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గతంలో అర్నబ్ తుపాను నష్టాలను అంచనా వేయడానికి నియమించిన కేంద్ర బృందాన్నే మురసు తుపాను నష్టాల పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు. శుక్రవారం మొదటి బృందం బాపట్ల జిల్లాలో, రెండో బృందం ఏలూరు జిల్లాలో పర్యటించనుంది. శనివారం మొదటి బృందం పల్నాడు జిల్లాలో, రెండో బృందం తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించి తుపాను కారణంగా జరిగిన నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించనుంది. బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, నష్టాల వివరాలను తెలుసుకోనుంది. ఆదివారం కేంద్ర బృందం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశమయ్యే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు.


నకిలీ సర్టిఫికెట్లతో డీఎస్సీ ఉద్యోగాలు

●సీబీఐ విచారణకు ఆదేశించాలని హైకోర్టులో పిటిషన్

అమరావతి, ఆంధ్రప్రభ: ఈడబ్ల్యుఎస్ నకిలీ సర్టిఫికెట్‌ల ఆధారంగా డీఎస్సీ నియామకాల్లో ఉద్యోగాలు పొందారన్న వ్యవహారంపై పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. డీఎస్సీ 2025 నియామకాల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈడబ్ల్యుఎస్) కోటా కింద 1500 మంది అనర్హులైన అభ్యర్థులు నకిలీ సర్టిఫికేట్లు సమర్పించి ఉద్యోగాలు సంపా దించారని, ఈ వ్యవహారంపై తాను ఈ ఏడాది సెప్టెంబర్ 23న ఇచ్చిన వినతిని పరిగణనలోకి తీసుకుని సమగ్ర విచారణ జరిపేలా సీబీఐని ఆదేశించాలని కోరుతూ కర్నూలుకు చెందిన ప్రతాప్‌రెడ్డి, నంద్యాల, కడప జిల్లాలకు చెందిన మరో ఎనిమిది మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆయా పిటిషన్లపై గురువారం హైకోర్టులో విచారణ సందర్భంగా పిటిషనర్ల తరపున న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. వాదనల అనంతరం ఈ వ్యవహారంపై వివరాలు సమర్పించాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 19కి వాయిదా వేస్తూ న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి ఉత్తర్వులు జారీ చేశారు.

అమరావతిలో అంతర్జాతీయ రియల్ సంస్థ

మంగళగిరిలో భూమిపూజ చేసిన మిరానా రిజర్వ్



అమరావతి, ఆంధ్రప్రభ : అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణా లతో మిరానా రిజర్వ్ రియల్ సంస్థ తన కార్య కలాపాలకు శ్రీకారం చుట్టింది. మంగళగిరిలో గురువారం ఆ సంస్థ చైర్మన్ మురళీకృష్ణ యార్లగడ్డ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, యార్లగడ్డ వెంకట రావు, కన్నా లక్ష్మీనారాయణ, ధూళిపాళ్ల నరేంద్రతో పాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మురళీకృష్ణ యార్లగడ్డ మాట్లాడుతూ రాజధాని నిర్మాణంపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం నేపథ్యంలో మంగళగిరి ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రాంతంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇందులో భాగంగా అత్యాధునిక హంగులతో ఇళ్ల నిర్మాణానికి తమ సంస్థ సంకల్పించిందన్నారు.

12వ పీఆర్సీకి అదనపు సిబ్బంది

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించిన 12వ వేతన సవరణ సంఘం (పీఆర్సీ) కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. కమిషనర్ కార్యాలయంలో అవసరమైన అదనపు సిబ్బందిని నియమించింది. ఇందులో భాగంగా పదవీ విరమణ చేసిన ఇద్దరు అసిస్టెంట్ సెక్రటరీలను ఏడాది పాటు కాంట్రాక్టు ప్రాతిపదికన తిరిగి నియమిస్తూ ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

ఇద్దరికి కీలక బాధ్యతలు

ప్రభుత్వం జారీ చేసిన జీఓ ప్రకారం రిటైర్డ్ అసిస్టెంట్ సెక్రటరీ పీవీవీఎస్ఎస్ శివకుమార్‌ను పీఆర్సీ కమిషనర్‌కు ప్రైవేటు సెక్రటరీగా నియమించింది. మరో రిటైర్డ్ అసిస్టెంట్ సెక్రటరీ బి.వెంకటేశ్వరరావును కమిషనర్ కార్యదర్శికి వ్యక్తిగత సహాయకుడిగా (పీఏ) నియమించింది. సీనియర్ స్టెనో కేడర్‌లో ఆయన విధులు నిర్వర్తించనున్నారు.

ఏడాది పాటు కాంట్రాక్టు సేవలు

పీఆర్సీ కార్యకలాపాల నిర్వహణ కోసం సృష్టించిన తాత్కాలిక పోస్టుల్లో ఈ నియామకాలు చేపట్టారు. వీరి సేవలను ఏడాది పాటు వినియోగించుకోనున్నారు. వేతనాలు, ఇతర భత్యాలను 2018 ఏప్రిల్ 23న జారీ చేసిన జీఓ ఎంఎస్ నంబరు 48లోని నిబంధనల ప్రకారం నిర్ణయించనున్నారు.సాధారణ పరిపాలనశాఖ ఉత్తర్వులు, పీఆర్సీ కమిషనర్ ప్రతిపాదనల ఆధారంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గవర్నర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

15 న వాయుగుండం

● నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం
● కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

అమరావతి, ఆంధ్రప్రభ : బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. దక్షిణ అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో శుక్రవారానికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ అల్పపీడనం వాయవ్య దిశగా కదులుతూ 14 నాటికి తీవ్ర అల్పపీడనంగా బలపడుతుందని, అనంతరం 15 నాటికి వాయు గుండంగా మారే అవకాశాలు ఉన్నాయంది. ఇది తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తీరాల వైపు దూసుకువస్తుందా? లేక ఈశాన్య దిశగా మలుపు తీసుకుని మయన్మార్ వైపు వెళుతుందా? అనే అంశంపై ఇంకా వాతావరణ శాఖ స్పష్టం ఇవ్వలేదు. ప్రస్తుతానికి మన్నార్ సింధుశాఖ పరిసరాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం కారణంగా తమిళనాడు దక్షిణ ప్రాంతాలు, డెల్టా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఈనెల 15 తర్వాత వర్షాలు ఉత్తర తమిళనాడు వైపు విస్తరించే సూచనలు ఉన్నాయి. 14, 15 తేదీల్లో సముద్రంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో, గరిష్ఠంగా 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉండడంతో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

15న యూఈఈయూ మహాసభలు

అమరావతి, ఆంధ్రప్రభ: యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యూఈఈయూ) రెండో మహాసభలు ఈనెల 15న ప్రకాశం జిల్లా కందుకూరులో నిర్వహిస్తున్నట్లు ఏపీసీపీడీసీఎల్ డిస్కం కమిటీ ప్రధాన కార్యదర్శి ఎల్. రాజు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మహాసభల పోస్టర్‌ను యూనియన్ నేతలు ఆవిష్కరిం చారు. రాజు మాట్లాడుతూ... నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందిస్తూ ప్రమాదకర పరిస్థితుల్లో, ప్రకృతి వైపరీత్యాలలో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం, యాజమాన్యం సత్వరం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమరావతి సర్కిల్లో సీఆర్‌డీఏ ప్రాంతాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని, ఉద్యోగులపై పని భారాన్ని పెంచే విధానాలను తగ్గించాలని కోరారు. కాంట్రాక్టు కార్మికులందరిని సంస్థలో విలీనం చేసి సంస్థ ద్వారా నేరుగా వేతనాలు చెల్లించాలని కోరారు. మహాసభల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి తీర్మానాలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

సదరం స్లాట్లలో 84.4 శాతం బుకింగ్

30 రోజుల్లో ధ్రువపత్రాల జారీకి చర్యలు

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో దివ్యాంగులకు సదరం వైకల్య ధ్రువపత్రాలను సకాలంలో అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ నెల 2వ తేదీ నుంచి ప్రారంభమైన స్లాట్ల బుకింగ్ ప్రక్రియలో గురువారం నాటికి 84.47 శాతం స్లాట్లు భర్తీ అయ్యాయి. మొత్తం 75,350 స్లాట్లకు గాను 63,637 మంది నమోదు చేసుకోగా, ఇంకా 11,713 స్లాట్లు అందు బాటులో ఉన్నాయి. మరోవైపు వైకల్య నిర్ధారణ పరీక్షలు కూడా ప్రారంభ మయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 117 ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అనంతపురం, బాపట్ల, మార్కాపురం, ఎన్టీఆర్, పల్నాడు, శ్రీ సత్యసాయి జిల్లాల్లో కేటాయించిన స్లాట్లన్నీ పూర్తిగా బుక్ అయ్యాయి. మిగిలిన జిల్లాల్లో స్లాట్ల బుకింగ్ కొనసాగుతోంది. సదరం సేవలపై వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు గురువారం సమీక్ష నిర్వహించారు. స్లాట్ బుకింగ్ నుంచి వైకల్య నిర్ధారణ పరీక్షలు, వైద్య బోర్డు ధ్రువీకరణ, ధ్రువపత్రాల జారీ వరకు మొత్తం ప్రక్రియను 30 రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

శ్రీకాళహస్తి ఆలయంలో
అగ్నిప్రమాదంపై మంత్రి ఆనం ఆరా

అమరావతి, ఆంధ్రప్రభ : శ్రీకాళహస్తి దేవస్థానంలో చోటుచేసుకున్న స్వల్ప అగ్నిప్రమాద ఘటనపై భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. అధికా రుల తక్షణ స్పందనతో పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిందని స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.తిరుపతి జిల్లా శ్రీకాళ హస్తి దేవస్థానంలోని అదనపు లడ్డూ పోటులో షార్ట్‌సర్క్యూట్ కారణంగా స్వల్ప అగ్నిప్రమాదం చోటుచేసుకున్న విష యం తెలుసుకున్న మంత్రి వెంటనే స్పందించారు. దేవస్థానం కార్య నిర్వహణా ధికారితో పాటు సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివ రాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వా లని మంత్రి అధికారులను ఆదేశించారు. విద్యుత్తు వ్యవస్థతో పాటు అగ్నిప్రమాద నివా రణ ఏర్పాట్ల ను సమగ్రంగా తనిఖీ చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన ముందస్తు భద్రతా చర్యలను తక్షణమే చేప ట్టాలని స్పష్టం చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిం చాలని అధికారులకు సూచించారు.

శ్రీకాళహస్తి ఆలయంలో అగ్నిప్రమాదం

ప్రసాదాల తయారీ కేంద్రంలో చెలరేగిన మంటలు



శ్రీకాళహస్తీశ్వరాలయం, ఆంధ్రప్రభ : శ్రీకాళహస్తీశ్వరాలయంలోని ప్రసాదాల తయారీ కేంద్రంలో గురువారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి దట్టమైన పొగ వ్యాపించడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది, ఆలయ సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకు రావడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

మంటలు వ్యాపిం చిన నేపథ్యంలో భక్తుల భద్రత కోసం దర్శనాలను కొంతసేపు తాత్కాలికంగా నిలిపివేసి, పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత తిరిగి ప్రారంభించారు. ప్రమాదంలో ప్రసాదాలు, నూనెలు, వంట సామగ్రి దగ్ధమైనట్లు అధికారులు తెలిపారు. ఆలయ ఈవో బి.కె. వెంకటేశులు మాట్లాడుతూ షార్ట్‌సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని, భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ కూడా భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి వెంటనే సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఘటన అనంతరం ప్రసాదాల తయారీ కేంద్రంలో గ్యాస్ సిలిండర్ల భద్రతపై భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సిలిండర్లను వంటశాలలకు దూరంగా ఏర్పాటు చేసి పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా చేయాలని, విద్యుత్ వ్యవస్థ, అగ్నిమాపక పరికరాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రమాదానికి గల అసలు కారణాలపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

ఫ్యూచర్ సిటీలో అగ్నిప్రమాదం

● ప్లాస్టిక్ కుర్చీ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం
● రూ.7 కోట్ల ఆస్తి నష్టం అంచనా
● కార్మికులు సురక్షితం.. త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

నందిగామ(హైదరాబాద్), ఆంధ్రప్రభ : ఫ్యూచర్ సిటీ పరిధిలోని నందిగామ మండలం ఏఎస్‌కే అనుపమా శ్రీకృష్ణ ప్లాస్టిక్ కుర్చీల పరిశ్రమలో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా చెలరేగిన మంటలు క్షణాల్లోనే పరిశ్రమ అంతటా వ్యాపించాయి. ఈ ప్రమాదంలో రూ.6 నుంచి 7కోట్ల వరకు ఆస్తి నష్టం వాటిల్లి ఉంటుందని యాజమాన్యం ప్రాథమికంగా అంచనా వేసింది. ప్రమాద సమయంలో లోపల ఉన్న కార్మికులు అప్రమత్తమై సురక్షితంగా బయటపడటంతో పెను ప్రాణనష్టం తప్పింది. సమాచారం అందుకున్న వెంటనే షాద్‌నగర్ అగ్నిమాపక కేంద్రం నుంచి మూడు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సిబ్బంది సుమారు ఆరు గంటల పాటు తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో పరిశ్రమలోని యంత్రాలు, ప్లాస్టిక్ ముడిసరుకు, తయారైన కుర్చీలు, ఇతర సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానిక సీఐ వీరబాబు గౌడ్, అగ్నిమాపక అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను నిలిపివేసి, ప్రజలను దూరంగా ఉండాలని హెచ్చరించారు. పరిశ్రమను సందర్శించిన సీఐ వీరబాబు గౌడ్, ప్రమాదం జరిగిన తీరును యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ ఎండీ శ్రీకృష్ణ మాట్లాడుతూ, షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగాయని, సుమారు రూ.7 కోట్ల వరకు ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు.

అండాల ముఠా ఆదాయాలపై ఆరా..!

● నిందితుల బ్యాంక్ ఖాతాలపై విచారణ
● ఏజెంట్లకు చెల్లింపులపై దర్యాప్తు
● ఏడాదిలో చేతులు మారిన కోటిన్నర రూపాయాలు

హైదరాబాద్,ఆంధ్రప్రభ క్రైం బ్యూరో : అండాలను అక్రమంగా సేకరించిన కేసులో నిందితుల ఆదాయాలు, లావాదేవీలు, చెల్లింపులపై నిందితులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కేసులో మొత్తం 13మందిపై కేసులు నమోదు కాగా వీరిలో ఎనిమిది మంది నిందితులను కోర్టు అనుమతితో ఈనెల 15వ తేదీ వరకు విచారించనున్నారు. ఈక్రమంలో గురువారం నిందితులను వేర్వేరుగా విచారణ చేపట్టిన పోలీసులు వారి వాంగ్మూలాలను రికార్డు చేశారు. ఐవీఎఫ్ కేంద్రాలు, ఫెర్టిలిటీ సెంటర్లకు నిందితులకు ఉన్న సంబంధాలతో పాటు వారి మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలు, ముఠా నెట్‌వర్క్ వివరాలను రాబట్టారు. విచారణలో నిందితులు అమిత్ శర్మ, నిఖిత్ పర్వీన్, రేష్మా ఖాతూన్, మేఘావత్ శ్రీనివాస్, ఎస్కే పర్వీన్, విజయ్ భాగ్యరావు, పంకజ్ సోని , దుర్గాప్రసాద్‌లు యువతులు, మహిళల నుంచి పలుమార్లు అండాలను తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. మహిళలను ట్రాఫికింగ్ చేసి అండాలను ఇచ్చేలా ఏజెంట్లు ఒప్పించినట్లు కీలక ఆధారాలు సేకరించారు. మహిళలను రిక్రూట్ చేసుకునేందుకు ఏజెంట్లు ప్రత్యేక వాట్సాప్ గ్రూపుల ఏర్పాటు చేసుకున్నారని, ఆయా వాట్సాప్ గ్రూప్‌లో నిందితులకు, బాధితులకు, ఐవీఎఫ్ కేంద్రాలకు సంబంధించిన లావాదేవాల స్క్రీన్ షాట్‌లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు నిందితులు రూ.కోటి టర్న్ ఓవర్ చేసినట్లు నిందితులు విచారణలో అంగీకరించినట్లు సమాచారం.

ANDHRA PAPER LIMITED
Serving you with pride..

(Corporate Identity Number: L21010AP1964PLC001008)
An ISO 9001:2015, ISO 14001:2015, ISO 45001:2018 Certified Company
Regd. Office: Rajahmundry-533 105, East Godavari District, India. Tel: +91-883-2471831
Corp. Office: 31, Chowringhee Road, Park Street, Kolkata-700 016, India. Tel: +91-33-71500500
Website: www.andhrapaper.com E-mail: bijaykumar.sanku@andhrapaper.com

వాటాదారులకు నోటీసు

భౌతిక వాటాల యొక్క బదిలీ మరియు డీమెటీరియలైజేషన్ కొరకు ప్రత్యేక విండో

సెబీ సర్క్యులర్ నెం.హెచ్ఓ/38/13/11(2)2026-ఎంఐఆర్ఎస్‌డి-పిఓడి/I/3750/2026, తేది: జనవరి 30, 2026ను అనుసరించి, వాటాదారులకు తెలియజేయునది ఏమనగా **ఫిబ్రవరి 05, 2026 నుండి ఫిబ్రవరి 04, 2027** వరకు (రెండు రోజులు సహా) కాల వ్యవధి కొరకు మరో ప్రత్యేక ట్రేడింగ్ విండో తెరువబడినది, ఏప్రిల్ 01, 2019కు ముందు డాక్యుమెంటేషన్‌లో లోపాలు, ప్రాసీజరల్ ఇష్యూలు, లేదా ఇతర కారణాల కారణంగా ఇంతకుముందు తిరస్కరించబడిన, వాపసు చేయబడిన లేదా ప్రాసెస్ కాకుండా ఉన్న భౌతిక సెక్యూరిటీల యొక్క బదలాయింపు మరియు డీమెటీరియలైజేషన్ సౌకర్యమునకు ఇట్టి విండో ఉద్దేశించబడినది. లాడ్జ్‌మెంట్ యొక్క వర్తించుటకు సంబంధించి దిగువ మాట్రిక్స్‌ను చూడండి.

ట్రాన్స్‌ఫర్ డీడ్ యొక్క ఎగ్జిక్యూషన్ తేది	ఏప్రిల్ 01, 2019 కు ముందు బదలాయింపు కొరకు దాఖలు చేయబడినదా?	ఒరిజినల్ సెక్యూరిటీ సర్టిఫికేట్ ఉందా?	ప్రస్తుత విండోలో దాఖలు చేయుటకు అర్హత ఉందా?
ఏప్రిల్ 01, 2019కు ముందు	లేదు (ఇది తాజాగా దాఖలు చేయబడింది)	అవును	✓
ఏప్రిల్ 01, 2019కు ముందు	అవును (ఇది ఇంతకుముందు తిరస్కరించబడింది/వాపసు వచ్చినది)	అవును	✓
ఏప్రిల్ 01, 2019కు ముందు	అవును	కాదు	×
ఏప్రిల్ 01, 2019కు ముందు	కాదు	కాదు	×

ట్రాన్స్‌ఫర్ డీడ్స్ మరియు సంబంధిత మద్దతు డాక్యుమెంట్లతోపాటు ఒరిజినల్ వాటా సర్టిఫికేట్ (లు) ద్వారా జతచేయబడే అభ్యర్థన (లు) మాత్రమే ఇట్టి ప్రత్యేక ట్రేడింగ్ విండో క్రింద పరిశీలించడం జరుగుతుందని దయచేసి గమనించగలరు. ఆ విధంగా బదలాయించిన సెక్యూరిటీలు డీమ్యాట్ మోడ్‌లో మాత్రమే ట్రాన్స్‌ఫరీకి తప్పకుండా జమ చేయబడును మరియు బదలాయింపు యొక్క రిజిస్ట్రేషన్ తేదీ నుండి ఒక సంవత్సరం కాల వ్యవధి కొరకు లాక్-ఇన్ క్రింద ఉండును. ఇట్టి లాక్-ఇన్ కాల వ్యవధిలో, సెక్యూరిటీలు బదలాయించబడవు, లీన్-మార్క్ చేయబడవు లేదా తనఖా ఉంచబడవు.
సరిచేసిన లేదా మిస్సింగ్ వివరాలతోపాటు ఒరిజినల్ ట్రాన్స్‌ఫర్ డాక్యుమెంట్లను మా రిజిస్ట్రార్ మరియు వాటా బదిలీ ఏజెంట్ (ఆర్‌టిఏ) మెస్సర్స్ కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, యూనిట్: ఆంధ్రా పేపర్ లిమిటెడ్, సెలీనియం బిల్డింగ్, టవర్-బి, ప్లాట్ నెం.31 & 32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానకరాంగూడ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ-500032, (టెలి నెం.1-800-309-4001) వారికి సమర్పించగలరు.

For Andhra Paper Limited
Sd/-
Bijay Kumar Sanku
Company Secretary

Place: Rajahmundry
Date: November 12, 2026